17వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,21 సెప్టెంబర్ 2024


# గంజాయి అక్రమ రవాణాలపై ప్రత్యేక దృష్టి

**- ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణాలపై ప్రత్యేక దృష్టి సారించామని తాడేపల్లిగూడెం వార్షిక తనిఖీల్లో భాగంగా పాత్రికేయులతో ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ తెలియజేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి తనిఖీలు నిర్వహించారు. పరిష్కారం కాకుండా ఉన్న కేసులు సంబంధించిన ఫైల్స్‌ను గంజాయికి సంబంధించిన కేసులు, రౌడీ షీటర్లు వారి పనితీరులు పలు రికార్డులను పరిశీలించారు. ఇటీవల పోస్కో కేసులు ఎక్కువ అవుతున్న విషయాన్ని సైబర్ నేరాలు జరుగుతున్న తీరుపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అటువంటి కేసులో తీరుపై ఆరా తీశారు. త్వరలో జిల్లాకు ఒక సైబర్ పోలీస్ స్టేషన్ రానుందని గ్రామీణ ప్రాంతాలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్ల నేరాలను చేసుకుంటూవెళుతున్నారని,వీటిపైప్రజలకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వివిధ రకాల ఫిర్యాదుల గురించి వాటికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్లను నగదు ఖాతాలో డబ్బులు పోయిన పుడు 1930కి ఫోన్ చేయాలని తెలియజేశారు. అలా చేసినట్లయితే ఎకౌంటు సీజ్ చేసి పోయిన డబ్బులను తిరిగి పొందే అవకాశాన్ని కల్పిస్తామని తెలియజేశారు. మరీ ముఖ్యంగా రహదారులు బాగా దెబ్బతిన్న కారణంగా రహదారి ప్రయాణాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని సోషల్ మీడియా పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.యువత పెడదోవన పట్టకుండా మాదక పదార్థాలకు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి మూర్తి పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న
# సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**అమరావతి/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** మానవత్వం చాటుకున్న తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..పార్టీలకతీతంగా తాను జనసేన పార్టీకి చెందినప్పటికీ, కష్టంలో ఉన్న ప్రతి ఒక్కరికి సాయం చేయాలనే పెద్ద మనసుతో తెలుగుదేశం పార్టీకి చెందిన చందు కుటుంబ సభ్యులకు అందించిన ఆర్థిక సహాయానికి వారి కుటుంబానికి కలిగించిన నమ్మకానికి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జన సైనికులు, వీర మహిళలు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తమ హర్షమోదాలను వ్యక్తం చేస్తున్నారు. తన నియోజకవర్గానికి చెందిన పెదతాడేపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పసుమర్తి చంద్ర శేఖర శ్రీనివాసరావు (చందు) వారి అకాల మరణానికి చలించి పోయిన ఎమ్మెల్యే శ్రీనివాస్ వారి కుటుంబం ఆర్థిక స్థితిగతుల్ని దృష్టిలో ఉంచుకుని వారి పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో వ్యక్తిగతంగా మాట్లాడడమే కాకుండా తన వంతు సహాయంగా 5లక్షల రూపాయలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పసుమర్తి చందు పిల్లలకు అందించారు. ఇందుకు చలించిన ముఖ్యమంత్రి కూడా పెద్ద మనస్సుతో తన వంతు సహాయంగా 3 లక్షల రూపాయలను చందు కుటుంబ సభ్యులకిఅందించారు. భవిష్యత్తులో వారి పిల్లల ఉన్నత చదువుల కోసం అయ్యే ఖర్చును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులతో పాటు మంత్రి డా. నిమ్మలరామా నాయుడు, చందు మేనమామ నూనిసీతయ్య,బలుసు లక్ష్మణరావు, జనసేన తెలుగుదేశం భారతీయ జనతాపార్టీనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద మనసు చాటుకున్న ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ బహుజన సమైక్య

**విజయవాడ వరద బాధితులకు**
**రూ.25,616 విరాళం అందుచేత**



**భీమవరం,మేజర్‌న్యూస్:**వరదబాధితులసహాయానికి మేమున్నామంటూ ముందుకొచ్చిన ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ బహుజన సమైక్య అధ్యక్షులు, సభ్యులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేకంగా అభినందించారు.శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ బహుజన సమైక్య అధ్యక్షులు, సభ్యులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణినికలిసి రూ. 25,616లచెక్కును అందిం చేసారు.ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణిమాట్లాడుతూ వరదబాధితులపట్ల ఔదార్యం ప్రకటిస్తూ జిల్లా ప్రజలు స్పందించినతీరు ముదావహమన్నారు.అలాగే నేడు చెక్కును అందజేసిన ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ బహుజన సమైక్య ఎంతో ప్రత్యేకం అన్నారు.ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు స్పందించడం, ఉన్నదానిలో ఎంతో కొంత తోచిన సహాయం చేయడం చాలా గొప్పవిషయంఅన్నారు. చెక్కును అందజేసిన సందర్భంలో సమాఖ్య పౌండర్ అండ్ చైర్మన్ సోడదాసీ గంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గుడిసె అనిల్ కుమార్, కోశాధికారి గుర్రం వెంకట రత్నం, నియోజకవర్గ కార్యదర్శి కొండ రాజేష్ కుమార్, ఉపాధ్యక్షులు కుతాడి నరసింహ మూర్తి, లక్కాకుల అశోక్, బంధీలా జార్జ్, లింగంపల్లి మనోహర్, టీ.ప్రసన్న కుమార్, తాళ్లూరి రాజ్ కుమార్, బంటుమిల్లి జేమ్స్ తదితరులు ఉన్నారు.

## పిఎం విశ్వకర్మ యోజన
# సద్వినియోగం చేసుకోవాలి

**కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే నాయకర్**



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకమును చేతి వృత్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ప్రారంభమై సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం మండలంలోని పెదమైన వానిలంక డిజిటల్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం జరిగిన సభలో కేంద్రమంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానమంత్రి వర్చువల్‌ప్రోగ్రాములుపశ్చిమగోదావరి జిల్లాతో పాటు తూర్పుగోదావరి, తిరుపతి జిల్లాలకు అవకాశం దక్కిందని అన్నారు.ఇందులో మన పశ్చిమగోదావరి జిల్లా ఉండటం గర్వకారణంగాఉందని ఆయన అన్నారు.ఈ రోజును దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజుగా కాకుండా విశ్వకర్మ యోజన పథకం జయంతిగా గుర్తించాలని అన్నారు. ఈ పథకాన్నిదేశ అంతట ప్రారంభించడంజరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగాపశ్చిమగోదావరి జిల్లాను మోడల్‌గా తీసుకోవడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నప్పటికీ స్వయంగా ఆయన పర్యవేక్షించే పథకాలు మహిళల కోసం బ్యాంకులకు చేరువచేసే జనదన్ ఖాతాలు, ముద్ర యోజన పథకం, ఇన్సూరెన్స్ పథకాలునరేంద్రమోడీఅమలు చేస్తున్నారని అన్నారు. క్రింది స్థాయి నుండి చేతివృత్తి వారిని గుర్తించి రూ. 13 వేల కోట్లు కేటాయించి18రకాలచేతివృత్తులవారికి కేటాయించడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత 15 వేల రూపాయలు విలువగల కిట్లును ఉచితంగా అందజేయడం జరుగుతుందని చెప్పారు. దేశంలో 81లక్షలమంది విశ్వకర్మ యోజన కింద నమోదు చేసుకున్నారు.ఇప్పటివరకు 8లక్షల 50వేల మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ పథకం ద్వారా ఎవరి వృత్తిలోవారు నైపుణ్యాతను పెంచుకొని వృత్తిలో స్థిరపడటానికి సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ అన్నారు.ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం బడుగు బలహీన వర్గాలు చేతివృత్తుల వారికి జీవనోపాధి కలిగివ్యక్తిగతంగాకుటుంబాలు పోషణకు ఉపయోగ పడుతుందనిఅన్నారు.ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేసిన కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నరసాపురంలో వశిష్ట వారధి బ్రిడ్జి పూర్తి చేయడానికి మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సహకారం అందించాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కోరారు.అనంతరం విశ్వకర్మ యోజన పథకంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందించారు. లబ్ధిదారులకు యూనియన్ బ్యాంక్ భీమవరం డివిజన్ రూ.2 కోట్ల 50లక్షలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2 కోట్లునమూనా చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.అచ్యుత అంబరిష్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మంగపతి, లీడ్ బ్యాంకు మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, ఎమ్మెస్ ఎంఎస్ఎల్ఇకెఎల్ ఎస్ రెడ్డి,నెక్ ఎగ్జిక్యూటివ్ కెప్రేమ కుమార్, శ్రీకాంత్, పి.మురళీధర్, నోడల్ ఆఫీసర్ విజయ ప్రతాప్ ఏడి ఎం.వసంత రావు,డిఎస్‌డిఓఏ కృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్‌నాయుడు, నియోజ వర్గ ఇంచార్జ్ పోత్తూరి రామరాజు,గ్రామ సర్పంచ్ కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల పాలన అద్భుతం.. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కోరారు.మండలంలోని పి.రాజవరం గ్రామపంచాయతీ కార్యాలయంవద్ద "ఇదిమంచి ప్రభుత్వం"కార్యక్రమాన్ని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్, జనసేనజిల్లా ప్రధానకార్యదర్శి గడ్డమణుగు రవికుమార్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయనమాట్లాడుతూవంద రోజులలో ఎంతో అద్భుతమైన పాలన అందించి ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలమన్నలను పొందినప్రభుత్వమని కొనియాడారు. సంక్షోభంలోనూ సంక్షేమం,అభివృద్ధి రెండు చేసి చూపించారని అన్నారు.ఈ వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన కొన్ని ముఖ్యమైన హామీలు పింఛన్లు పంపిణీ, మెగా డీఎస్సీ, మొదటి తారీకు నే ఉద్యోగులకు జీతాలు అందించడం వంటి కార్యక్రమాలు, వరదలు విపత్తులతో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే చేసిన సేవలను ప్రజలు కొనియాడుతున్నారని గుర్తు చేశారు. పోలవరం నియోజకవర్గంలో 6కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.తాను చేయబోయే అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీ నాయకులుకార్యకర్తలుప్రజలు సహ కారం అందించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కరిస్తానని హామీఇచ్చారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ ను తలుపులకు అతికించారు. అనంతరం సిసి రోడ్డు నిర్మాణానికి నాయకులతోకలిసిశంకుస్థాపనచేశారు. సేంద్రీయ వ్యవసాయంతో ఆరోగ్యం:ప్రకృతి ప్రసాదించే ఆకులువన మూలికలతో తయారుచేసే కషాయాలు ఉపయోగించి పంటలు పండిస్తే ఆరోగ్యకరమైన ఆహారత్పత్తులు రావడమే కాకుండా అవి తీసుకున్న మనుషులు ఆరోగ్యమైన జీవితాన్ని గడిపేందుకు అవకాశంఉందని ప్రతిరైతుసేంద్రియ వ్యవసాయం చేసే దిశగా ఆలోచించారని కోరారు. ప్రకృతి వ్యవసాయం చేయాలి అనుకునే ప్రతి ఒకరికి సంబంధిత శాఖ అధికారులు కషాయాలతయారీ పిచికారి చేసే విధానాన్ని అవగాహన కల్పిస్తారని అన్నారు. సేంద్రియ వ్యవసాయంలో తయారైన కషాయాలను డ్రోన్ సహాయంతో అతి తక్కువ ఖర్చుతో రైతులకు పంటలపై పిచికారిచేసే విధానాన్ని ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు.తొలిత గ్రామానికి వచ్చిన శాసనసభ్యులు బాలరాజుకు బ్యాండ్ మేళంతో బాణాసంచా కాల్చుతూ పువ్వులు చల్లుతూఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కూటమిమండలఅధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, సూరిశెట్టి మహేష్, జాస్తి సత్యనారాయణ, ఉండవల్లి అరుణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి బాసిన రాజబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పారేపల్లి రామారావు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఎమ్మార్వో సందీప్ గౌడ్ పలు శాఖల అధికారులు నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సీతారామపురం ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని సీతారామాపురం ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి శుక్రవారం ఆకస్మికతనిఖీ చేశారు.క్లాస్ రూమ్‌లు, వంటశాల, ల్యాబ్‌లను, విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుపట్టిలను,పరిసరాలను జిల్లా కలెక్టరు పరిశీలించారు. వంటపదార్థాల స్టాకు, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులతో భోజనం చేసి ఆహారపదార్థాలను రుచిచూశారు.భోజనం సమయానికి పెడుతున్నారా, బాగుంటుందా అని జిల్లా కలెక్టరు విద్యార్థులను ఆరా తీశారు. తరగతి గదులకు వెళ్ళి ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు, అర్థం అవుతుందా అని అడిగి, కొన్ని ప్రశ్నలు వేసి జిల్లా కలెక్టరు సమాధానం రాబట్టారు.బాగా చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగాఎదగాలన్నారు. పాఠశాలలోఏటువంటిఇబ్బందులు ఉన్నను తక్షణం ఉన్నతాధికారులకు తెలియ జేయాలని, సమస్యను పరిష్కారం చేయుటకు అవకాశం కలుగుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. అనంతరం ఎల్‌బి చర్లలోని డాక్టరు బిఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల కళాశాల,ఉన్నత పాఠశాలనుతనిఖీ చేశారు.ఈకార్యక్రమంలో తహశీల్దారు తలారి రాజరాజేశ్వరి, తహశీల్దారు కార్యాలయం సూపరింటెంటు బి.శేషారత్నం,కళాశాల ప్రిన్సిపాల్ మానేపల్లి రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పి. మార్క్, తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు ట్రిబుల్ ఐటీ విద్యార్థులకు మెరుగైన సేవలు



**నూజివీడు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలోని నూజివీడు ట్రిబుల్‌ఐటీలో గల విద్యార్థులకు మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ కార్యదర్శి, రాష్ట్ర కళాశాల విద్యా శాఖ కమీషనర్ డా.పోలా భాస్కర్ ట్రిబుల్ ఐటీఅధికారులను ఆదేశించారు. నూజివీడు ట్రిబుల్ ఐటీలో విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందిస్తున్న కారణంగా గత రెండు నెలలుగావిద్యార్థులు అనారోగ్యంబారిన పడడం,విద్యార్థుల ఫిర్యాదుపై జిల్లా అధికారులు ట్రిబుల్ ఐటీలో ఆహారం, ఇతర సౌకర్యాలు పరిశీలనా,రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆకస్మిక తనిఖీ చేసి ఆహారం నాణ్యత లేదని నిర్ధారించడంపై రాష్ట్ర ట్రిబుల్ ఐటీ సమావేశపు హాలులో శుక్రవారం ట్రిబుల్‌ఐటీ అధికారులు,ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వితో పోలాభాస్కర్ సమీక్షించారు. ఈ సందర్భంగా డా.పోలా భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల నూజివీడు ట్రిబుల్ ఐటీలో జరుగుతున్నా పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు.ట్రిబుల్ ఐటీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ట్రిబుల్ ఐటీలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సేవలుఅందించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మెస్ కాంట్రాక్టర్‌ను మార్చి కొత్తగా టెండర్లు పిలవాలన్నారు.మెస్ కాంట్రాక్టర్ ఎంపిక నిమిత్తం కమిటీ నియమించి, ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా అమలు చేసేవారికే కాంట్రాక్టు అప్పగించాలన్నారు.కొత్త కాంట్రాక్టర్ తప్పనిసరిగా నాణ్యమైన ఆహార సరుకులు వినియోగించేలా పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆహార తయారీ కిచెన్, డైనింగ్ హాల్స్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఆహార నాణ్యతను, పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షించేందుకు కమిటీలు ఏర్పాటుచేయాలని, కమిటి లో పౌష్టికాహార నిపుణులు, ట్రిబుల్ ఐటీ అధికారులు, విద్యార్థుల ప్రతినిధులు,తదితరులు సభ్యులుగా ఉండాలని, కమిటీ ప్రతీ వారం సమీక్షించుకుని విద్యార్థులకు మెరుగైన సేవలందించే దిశగా పనిచేయాలన్నారు. ట్రిబుల్ ఐటీ లో సిసి కెమెరాలు పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ సందర్భంగా మెస్ కాంట్రాక్టర్ల ఎంపిక, విద్యార్థులకు సౌకర్యాలు కల్పన, తదితర అంశాలపై ట్రిబుల్ ఐటీ అధికారులకు డా. పోలా భాస్కర్ పలు సూచనలు చేశారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి చైర్మన్ రామ్మోహన్ రావు , నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, ట్రిబుల్ ఐటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఎమ్ . విజయకుమార్, రిజిస్ట్రార్ ఎస్. అమరేంద్రకుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి బండి ప్రసాద్, ఇంచార్జి తహసీల్దార్ సుబ్బారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం కేసులో
# అసిస్టెంట్ వార్డెన్, అతని భార్య, మేనకోడలు అరెస్టు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఈ నెల 17వ తేదీన ఏలూరు 2 టౌన్ పిఎస్ పరిధిలో మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడిన కేసులో అసిస్టెంట్ వార్డెన్, అతనికి సహకరించిన భార్య మేనకోడలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ వెల్లడించారు. శుక్రవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నిందితుడు శశి కుమార్ ను ప్రవేశపెట్టారు.ఏలూరు. అమీనపేట శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమం లో హాస్టల్ నందు ఉంటూ 8వ తరగతి చదువుతున్నట్లు, హాస్టల్ వార్డెన్ ఫణిశ్రీ కేర్ టేకర్ లావణ్య తనను బలవంతంగా వార్డెన్ భర్త అయిన శశి కుమార్ తో కారు లో పంపారని,అతను ఆమెను బాపట్ల తీసుకువెళ్లి అక్కడ ఆమె పై అత్యాచారము చేసినట్లు రిపోర్టు ఇవ్వగా ఏలూరు 2 టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పి కె ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాలతో ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్, ఏలూరు 2 టౌన్ సిఐ వెంకట రమణ తమ సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసిపై కేసులో ముద్దాయిలను అరెస్టు చేశారు.ముద్దాయిలైనబొమ్మిరెడ్డిపల్లి శశి కుమార్, గ్రీన్ సిటీ ఏలూరు,బయ్యావరపు లావణ్య ఫ్లాట్ నెం. 301, ఉమా నిలయం అపార్ట్మెంట్, గ్రీన్ సిటీ ఏలూరు, బొమ్మిరెడ్డిపల్లి ఫణి శ్రీ గ్రీన్ సిటీ ఏలూరు అను వారిని 20 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3.30 గం.కు ఏలూరు గ్రీన్ సిటీ లోని ముద్దాయి బొమ్మిరెడ్డిపల్లి శశి కుమార్ ఇంటివద్ద చాక చక్యంగా అరెస్టు చేసినట్టు తెలిపారు. ఈ కేసుకు సంబందించి,శ్రీ స్వామి దయానంద సరస్వతి ఏయిమ్ ఫర్ సేవ ఆల్ ఇండియా మూమెంట్ ఫర్ సేవ అనే ట్రస్ట్ ను ప్రారంభించా రు ఈ ట్రస్టు 23 రాష్ట్రాల్లో 101 బ్రాంచ్ లుగా ఉన్నాయి ఈ ట్రస్ట్ పేరు మీద ఐదు స్కూల్స్ ఒక డిగ్రీ కాలేజీ నడపబడుచున్నది. దీని సెంట్రల్ ఆఫీస్ చెన్నై లో ఉన్నది. ఏపీలో 10 హాస్టల్స్ ఉన్నవి. ఈ ట్రస్టు ఏలూరులో 2018లో స్థాపించబడినది దీనికి డోనర్ కే వెంకట సుబ్బారావు ఓ స్థలాన్ని బిల్డింగ్ ని ఇచ్చి ఉన్నారు.పది పదిహేను మంది నుండి ప్రారంభమై ఇప్పటికీ 50 మంది వరకు ఉన్నారు. కోవిడ్ టైంలో ఈ సంస్థను ఈ తాత్కాలికంగా ఆపివేసినారు కోవిడ్ అనంతరము ఈ సంస్థ బిల్డింగును రిజిమెంటల్ చేశారు. సంస్థకు గురు కృప ఫౌండేషన్ వారు బిల్డింగు కట్టించినారు.ఇది మరలా 10.2.2023న ప్రారంభించబడినది 23 ఫిబ్రవరి నుండి పెద్దాయన శేషం రాజు మేనేజర్ గా వ్యవహరిస్తున్నారు మూడు నెలల క్రితం నుండి శశి కుమార్ శేషం రాజు ని పరిచయం చేసుకుని నేను సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో వార్డెన్ గా పనిచేయుచున్నాను.

నాకు హాస్టల్ మేనేజ్మెంట్ బాగా తెలుసు స్వామీజీ కి మీరు చెప్పి నన్ను కూడా భాగస్వామ్యం చేయమని కోరినాడు. రాజు స్వామీజీకి తెలియజేయగా స్వామీజీ ఇందులో మగవాళ్ళ పాత్ర బాలికల హాస్టల్ లో ఉండకూడదని,నా మేనకోడలు ఉన్నది పేరు లావణ్య తను చూసుకుంటుంది అలాగే నా భార్య కూడా ఉన్నది ఆమె కూడా చేస్తాది లావణ్యను కేర్ టేకర్ గా చేర్పించినారు తర్వాత శశి కుమార్ భార్యను వార్డెన్ గా నియమించినారు 7000 రూపాయలు జీతం లావణ్య పేరుమీద ఇస్తున్నారు తర్వాత శేషం రాజు మీద స్వామీజీకి చెడ్డగా చెప్పి అతనిని పంపించి వేసినారు తర్వాత శశి కుమార్ అజమాయిషితో ఈసంస్థ బాలికలపై పెత్తనం చాలా ఇస్తూ వారిని అసభ్యంగా బ్యాడ్ టచ్ చేస్తూ ఫోటోగ్రఫీ నేర్పిస్తాను అనే పేరుతోఈకొంతమంది బాలికలను ఒంటరిగా బయటకు తీసుకెళ్లి అఘాయిత్యాలకు పాల్పడుచున్నాడు ఒక బాలికను బాపట్ల తీసుకొని వెళ్ళినాడు ఈ విషయం పిల్లల తల్లితండ్రులకు తెలిసి ఫిర్యాదు చేసినారు శశి కుమార్ భార్య ఫణి శ్రీ లావణ్య కూడా ఈ పిల్లల్ని ఇతనితో పంపటంలో ప్రోత్సహిస్తూ నేరానికి పాల్పడుచున్నారు.

బొమ్మిరెడ్డిపల్లి శశి కుమార్ 1988లో తన తండ్రి హిందీ టీచర్ గా పని చేస్తూ సర్వీస్ లో ఉండగా చనిపోయినారు అప్పుడు కంపెన్సేటేటివ్ గ్రౌండ్స్ లో బొమ్మిడిపల్లి శశి కుమార్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో అటెండర్‌గాఉద్యోగం ఇచ్చినారు భీమవరం దగ్గరలోతోట దిబ్బ జున్నూరు ఏలూరులో డిఎన్టి బాయ్స్ హాస్టల్‌లో పని చేసినాడు 2014లో ఇతనికి వార్డెన్‌గా ప్రమోషన్ వచ్చినది పాలకొల్లు కుక్కునూరు పెనుగొండ ఉంగుటూరు వార్డెన్‌గా పని చేసినాడు ఇప్పుడు ఎర్రగుంటపల్లి బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌లో పనిచేయుచున్నాడు. ఈ నేరంతో సంబంధం ఉండడంతో జిల్లా కలెక్టర్ శశి కుమార్ ను సస్పెండ్ చేశారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి ..ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్




**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**పట్టణంలోని 10వ సచివాలయంవద్ద "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినఈ 100రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నరసాపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి తెలిపారు. నరసాపురం నియోజకవర్గంలో త్రాగునీరు సమస్య లేకుండా చేస్తాను అని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ శాసనమండలి చైర్మన్ యంఏ షరీఫ్ , తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ పొత్తూరి రామరాజు, మున్సిపల్ కమిషనర్ అంజియ్య ,ఆకన చంద్రశేఖర్ , వలవలనాని , గంట కృష్ణ బందెల రవీంద్ర బొమ్మిడి సూర్య కుమారి , తోట అరుణ,గ్రంధినాని, వట్టిప్రోలు సతీష్ మాధం వాసు , బల్ల హనుమంత్ , వాతాడి కనకరాజు,వెన్న నరేష్ అడబాల రమేష్ తిరుమాణి వెంకట రాజు బొమ్మిడి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత పెమ్మాడి మృతి



**నరసాపురం,మేజర్‌న్యూస్** :సీనియర్ కాంగ్రెస్ వాది పెమ్మాడి నరసరావు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కానూరి బుజ్జి కుటుంబ సభ్యులను పరామర్శించి నరసింహారావు మృతదేహంపై పుష్ప గుచ్చాలు వేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహారావు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. మూడుసార్లు కౌన్సిలర్ గా ఎన్నికై చాలా ఉన్నత పదవులు అధిరోహించి కాంగ్రెస్ పార్టీ వాదిగా ప్రజలకు స్వార్థం లేకుండా ఎన్నో సేవలు అందించిన మహోన్నత వ్యక్తి పెమ్మాడినరసరావుని అలాంటి వ్యక్తి లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి శ్రీనివాస్,బి హరి సాల్మన్, విశ్వేశ్వరరావు, శ్రీధర్, టిడిపి సీనియర్ నాయకులు వైదాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు శాస్త్రవేత్తల పనితీరు భేష్...





## మెక్సికో బృందం ప్రశంశలు

**పెదవేగి,మేజర్‌న్యూస్:** రైతు సాధికార సంస్థ రూపొందించిన రైతు శాస్త్రవేత్తల కోర్సు,శాస్త్రవేత్తల పనితీరు అద్భుతం అని మెక్సికో ప్రతినిధి బృందం ప్రశంసించింది. సాధారణ రైతు కుటుంబాల నుంచి యువతీ యువకులనుఎంపిక చేసి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడం వినూత్న విధానం అని కితాబునిచ్చింది.తమమూడురోజుల పర్యటనలో భాగంగా మెక్సికో ప్రభుత్వ ఏరియా డైరెక్టర్‌డియాజ్ మరియానేటివిటీ నేతృత్వంలో మెక్సికో ప్రతినిది , బృందం శుక్రవారం జిల్లాలోని వివిధప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

మెక్సికో బృందసభ్యులు పెదవేగి మండలంలోని అమ్మపాలెం గ్రామంలో రైతు శాస్త్రవేత్తలు, మెంటార్లతో ముచ్చటించారు. మెక్సికో బృందం శుక్రవారం ముందుగా ఏలూరు మండలంలోని వెంకటాపురం గ్రామంను సందర్శించి అక్కడ 10మంది కౌలు రైతులు సమిష్టిగా 16 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్న వరిపంటను పరిశీలించారు.గట్లపై వేసిన కూరగాయల విక్రయంద్వారా ఎకరాకు 30వేల రూపాయలను అదనంగా ఆదాయం పొందుతున్నట్లు రైతులుతెలిపారు.వరిగట్లపై పండించిన రసాయనరహితకూరగాయలను జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో విక్రయస్తున్నామని, వరి పంట ఉత్పత్తులను శ్రీవారి నైవేద్యం నిత్యాన్నదానం కోసం తిరుమలతిరుపతి దేవస్థానానికి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. వరిలో నవారా,మైసూర్ మల్లిగ, బ్లాక్ రైస్,రక్తశాలి తదితర రకాలు పండిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా ఎకరాకు 40 బస్తాల దిగుబడి సాధ్యం అవుతోందని, రసాయన వ్యవసాయంతో పోల్చితే ఎకరాకు నాలుగైదు బస్తాలుఅధికంగా దిగుబడి వస్తుందని చెప్పారు.అనంతరం పెదవేగి మండలంలోని అమ్మపాలెం గ్రామంలో 29 మంది రైతులు కలిసి సమిష్టిగా 32 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్నవరిపంటను పరిశీలించారు. అక్కడ రైతులతో ముచ్చటించి ప్రకృతి వ్యవసాయ విధానాల వల్ల కలుగుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం అదే గ్రామంలో మెంటార్‌గా పనిచేస్తున్న రైతు కటారు రంగయ్య వ్యవసాయ క్షేత్రం సందర్శించారు.ఆ క్షేత్రంలో రంగయ్య అమలుచేస్తున్న అయిదు అంతస్తుల నమూనాను క్షుణ్ణంగా పరిశీలించారు.

డెయిరీ, కోళ్ళ పెంపకంతో పాటు తన రెండున్నర ఎకరాలలో పండిస్తున్న అనేక రకాల పంటల ద్వారా కేవలం 55 వేల రూపాయల పెట్టుబడితో ఏడాది కాలంలో 5లక్షలకుపైగా నికరఆదాయంపొందినట్లు రంగయ్య బృందసభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ అధికారులు అరుణ,సురేష్,మధు ప్రీతి,సరోజ, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతా రావు, అదనపు మేనేజర్ వెంకటేష్ తదితరులు బృందం వెంట పాల్గొన్నారు.



## మండలంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు

**భీమడోలు,మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి ఆధ్వర్యంలో నాలుగవ రోజైన శుక్రవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను కొనసాగించారు. దీనిలో భాగంగా భీమడోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద తల్లి పేరున మొక్క నాటడం కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రారంభించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మొక్కలు సంరక్షించేకార్యక్రమంచేపడతామన్నారు. అంతకుముందు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు గుర్తింపు కార్డులను అందజేశారు. వారికి ప్రభుత్వం ప్రత్యేకించిన వివిధ పథకాల వివరాలను తెలియజేశారు. వీరికి బ్యాంకు రుణాలను అందజేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. తర్వాత పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేకించిన వైద్య శిబిరంలో పాల్గొని, వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి సుందరి, పంచాయతీ కార్యదర్శిసూర్యపాల్గొన్నారు. పొలసానిపల్లిలో సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన వాతావరణంలో వ్యాపారుల వ్యాపారాలు చేసుకోవలసిన విధానాల గురించి తెలియజేశారు. వారు గ్రామపంచాయతీకి సహకరించవలసిన విధి విధానాల గురించితెలియజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ మెస్, కిచెన్ పరిశీలించిన రాష్ట్ర కళాశాల విద్యా శాఖ కమీషనర్



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు ట్రిబుల్ ఐటీలోని విద్యార్థుల మెస్, కిచెన్, డైనింగ్ హాళ్లను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి రాష్ట్ర వెనుకబడిన తరగతులశాఖ కార్యదర్శి,రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమీషనర్ డా.పోలా భాస్కర్ పరిశీలించారు. ముందుగా 1వ నెంబర్ మెస్‌ని పరిశీలించి,అక్కడ ఆహార పదార్థాలు నాణ్యతను పరిశీలించారు. మెస్ భోజనం చేస్తున్నవిద్యార్థులను కలిసి భోజనం నాణ్యత, వారి సమస్యలను కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికల మెస్ ను పరిశీలించి భోజనం నాణ్యత, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్‌లో ఆహార తయారీ విధానాన్ని,పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆహార తయారీకి వినియోగించే సరుకుల నాణ్యతను కమీషనర్ పరిశీలించారు.కమీషనర్ వెంట జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి చైర్మన్ రామ్మోహన్ రావు,, నూజివీడు ఆర్డీఓ వై.భవానీశంకరి, ట్రిబుల్ ఐటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఎమ్ విజయకుమార్,రిజిస్ట్రార్ ఎస్.అమరేంద్రకుమార్,చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి బండి ప్రసాద్, ఇంచార్జి తహసీల్దార్ సుబ్బారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం లంకలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకం ప్రారంభమై సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పెదమైనవానిలంక డిజిటల్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. పీఎం విశ్వకర్మ శిక్షణను పూర్తి చేసుకున్న వారికి అందజేసిన వివిధ రకాల పనిముట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. తొలుత స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని డిజిటల్ భవన ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రతిఒక్కరుస్వచ్ఛతాహిసేవకార్యక్రమంలో భాగస్వాములు కావాలనిఅన్నారు.గ్రామాలపరిశుభ్రత అందరిబాధ్యత అన్నారు.పర్యావరణ పరిరక్షణ గ్రామ పరిసరాలలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ సమావేశంలో నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్, తహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ - సేవలతో ఎన్నో ప్రయోజనాలు

### దేశం నేత నాయుడు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ప్రతిపనికి ఈసేవలు అవసరమని, వీటితో ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడుఅన్నారు.శుక్రవారం పట్టణంలోని జెట్టి వారి వీధిలో బండారు విశ్వ మోహన్ కుమార్‌చే నూతనంగాఏర్పాటు చేయబడిన ఈసేవాకేంద్రాన్నిఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయుడుఅభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా తరలి వస్తున్న శేషుబాబు అనుచరులు, ఆత్మీయులు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:**మాజీ ఎమ్మెల్సీ, మాజీ జడ్పీ చైర్మన్ మేకా శేషుబాబుని మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపిన పలు సంఘాల నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు.మేకా పార్వతి , మాజీ రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్, స్టేట్ మహిళా జనరల్ సెక్రటరీ,మేకా వెంకన్న బాబు , మాజీ సర్పంచ్ జువ్వల పాలెం కొండేటి శివకుమార్ ,కట్టా సుబ్బయ్య , కందుల ప్రభాకర్ , మేకా పార్వతి , కట్టా శ్రీను గారు, కట్టా వెంకట రావు,తదితరులు.

## వరద బాధితులకు విజయ ఇంగ్లీష్ మీడియం సహాయం



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** పెనుమంట్ర విజయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు వరదభాదితులకు సహాయం కోసం ముఖ్య మంత్రి సహాయనిధికి సేకరించి ఇచ్చిన 25 వేలరూపాయలు చెక్కు రూపంలో పాఠశాల కరస్పాండెంట్ తేతలి సంజీవరెడ్డికి అందిస్తున్న విద్యార్థులు.

## ఘనంగా నిర్వహించిన సీమంతాలు



**కుక్కునూరు.మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మారేడుపాక అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవంలో భాగంగా గర్భిణీలకు ఘనంగా శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ లక్ష్మీ కుమారి ఎంపీటీసీ ముప్పాల శ్రీదేవి మడకం తిరుపతమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారమైన పాలుగుడ్డుఅందుకు సంబంధించిన కిట్టు మొదలైన వన్నీ సక్రమంగా తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారని సమాజానికి ఆరోగ్యవంతమైన బిడ్డను ఇవ్వటానికి అవకాశం ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మయూరి అంగన్వాడీ టీచర్లు కస్తూరి వెంకటరమణ రాధా రుక్మిణి భవాని అన్నపూర్ణ స్థానిక నాయకులు రాయి సత్యనారాయణ ముప్పాల శివ ఉప సర్పంచ్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు

## నరసాపురం కోటిపల్లి రైల్వే లైను త్వరగా పూర్తి చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు వాయిదా

### జిల్లా కార్యదర్శి బలరాం



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** కోటిపల్లి-నర్సాపురం రైల్వే లైన్ త్వరగా పూర్తిచేసి ఈ ప్రాంత వాసులకి సౌకర్యం కల్పించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నరసాపురంలో జరిగిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి బలరాం,జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కౌరు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, నరసాపురం మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ నరసాపురం-కోటిపల్లి రైల్వే లైన్ బాగా ఆలస్యం అవుతుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. వశిష్ట గోదావరిపై వంతెన నిర్మాణం చేపట్టి గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంచ నెరవేర్చాలని బలరాం కోరారు. ఎక్స్ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్య పెంచాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ సమావేశానికి తెలగంశెట్టి సత్యనారాయణఅధ్యక్షత వహించారు. పొగాకు నారాయణ రావు,కె.శ్రీనివాస్,బి.శ్రీనివాస్,నోముల కొండ, బి.జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.సిపిఎం పార్టీరాష్ట్ర సమావేశాలు ఈనెల 22,23,24 తేదీలలో నరసాపురంలో జరగవలసి ఉండగా వాయిదా పడినట్లుబలరాం తెలిపారు. ఇటీవల సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, జిల్లా పార్టీ ఉద్యమ నేత, మాజీ ఎమ్మెల్యే రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) మృతి చెందడం వల్ల ఈసమావేశాలను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. సమావేశాలు తిరిగిఎప్పుడునిర్వహించేదిత్వరలో తెలియజేస్తా మని తెలిపారు.దాతలు శ్రేయోభిలాషులు మీడియా మిత్రులు పార్టీ కార్యకర్తలు ఈ మార్పును గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ వంద రోజుల పాలన పట్ల అన్ని వర్గాల సంతృప్తి

### - మాజీ ఎమ్మెల్సీ అంగర





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ వందరోజుల పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తితో ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. పాలకొల్లు బంగారు వారి చెరువుగట్టు ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తూ ప్రజలకు మంచి పాలన అందుతుంద న్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల కలయికతో రాష్ట్రం మంచి ప్రభుత్వంగా ప్రజల్లో ఉందని అంగర వ్యక్తం చేశారు. పాలకొల్లు నియోజకవర్గం లో వందరోజు పాలనలో మంత్రి నిమ్మల రామానాయుడు కృషి అభినందనీయమన్నారు. వరద సమయంలో ముంపు గురైన గ్రామాల్లో బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు పశువులకు దాణా ను ఉచితంగా అందించారని చెప్పుకొచ్చారు.ఇటువంటి మంచి నాయకుడు మన నియోజకవర్గంలో ఉండడం ప్రజల అదృష్టమని అంగర తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బాబు,టిడిపిపట్టణ అధ్యక్షులు జీవీ,మహమ్మద్ జానీ,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కర్నేన గౌర్నాయుడు, రాష్ట్రమహిళాటిడిపి ఉపాధ్యక్షురాలు కరీంనగర్ రోజారమణి, పొట్నూరు శ్రీనివాస్ మీసాల రామచంద్రరావు బోనం మునసబు, బిజెపి పట్టణ అధ్యక్షులు జక్కంపూడి కుమార్, జనసేన బోనం నరసయ్య, జనసేన పట్టణ కార్యదర్శి కొమ్ములు దినేష్, విన్నకోట గోపి, పినిశెట్టి శ్రీనివాస్, మై గాపులు పద్మజ, టిడిపి పట్టణ కార్యదర్శి పెండ్యాల భవాని, మద్యమహాలక్ష్మి మల్లంపల్లి పకీర్ బాబు, బిరుదు కోట సోమశేఖర్, బుగ్గే ఆనంద్, జనగం సత్య శ్రీనివాస్, పిసిని రాము మీసాల నారాయణ పుట్నూరి వెంకట రమేష్ కొల్లు పవన్, ముప్పిరి సత్యనారాయణ కురివిడి రామలింగేశ్వరరావు ధనాను శ్రీరామ్ మూర్తి తెల్లనాకుల కోటేశ్వరరావు కోరుకొండ సుబ్బారావు పడకలపల్లి కృష్ణమోహన్ రాచపూడి వెంకట సత్యనారాయణ వరద శేషు, కొండ్రెడ్డి సూరిబాబు వాకా శ్రీనివాస్ తెలగంచితే ఏసు ప్రభాకర్ , కమిషనర్ పార్థసారథి, టిపిఓ వీర బ్రహ్మం ఏఈ సాంబశివరావు, ఎంఈరాజ్ కుమార్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడాదిలో ఎర్ర కాలువ గండ్లు పూడుస్తాం





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** రాబోయే ఏడాది కాలంలో ఎర్ర కాలువకు పడిన గండ్లను పూడుస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం తాడేపల్లిగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ పొనుకుమారి శేష లత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ఎర్రకాలువ కారణంగా నియోజకవర్గంలోని రెండు మండలాల్లో 14 వేల ఎకరాలు ముంపునకు గురైందన్నారు. ఎర్ర కాలవ రాబోయే కాలంలో మరో బుడమేరుగా మారనున్నదని ప్రచురించినట్లు తెలిపారు. ఇప్పటికే అధికారులు గండ్లు పూడ్చేందుకు ప్రణాళిక చేయవలసి ఉందన్నారు. ఎర్రకాలువ ముంపు నివారణ రహదారుల నిర్మాణాలను తీసుకొని ప్రణాళిక బద్ధంగా రాబోయే ఐదేళ్లలో పూర్తి చేయాల్సి ఉందన్నారు. కొంతమంది అధికారులకు పాత వాసన వదలడం లేదని ఎద్దేవా చేశారు. సర్పంచులు మూడున్నర ఏళ్ల పాలనలో ఏమి చేయలేకపోయారని, రాబోయే ఏడాదిన్నర కాలంలో తమ కలను సహకారం చేసుకోవాలన్నారు.మూడునెలలకాలంలో ఎన్ఆర్ఈ జీఎస్ నిధులు తీసుకొచ్చి సర్పంచ్‌ల గౌరవాన్ని నిలిపిన ఘనత పవన్ కళ్యాణ్‌కే దక్కుతుందన్నారు.జడ్పిటిసి ముత్యాల ఆంజనేయు లు, వైస్ ఎంపీపీలు సూర్పుని రామకృష్ణ, కట్టా రంగబాబు, ఎంపీడీవో ఏం విశ్వనాథ్, తహసిల్దార్ సునీల్ కుమార్, హౌసింగ్ డీఈ ప్రసాద్, పంచాయతీరాజ్ డిఇ వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

### - టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు



**భీమడోలు,మేజర్‌న్యూస్:** భీమడోలు మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. భీమడోలుగ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు,కూటమినాయకులు గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో కొనసాగించారు.పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గన్ని వీరాంజనేయులు ఇంటింటికీ వెళ్లారు. ప్రజలను కలిశారు.మొదటి వంద రోజుల్లో కూటమిప్రభుత్వంఇచ్చిన హామీలనుఅమలు చేసిన తీరుగురించి వివరించారు. అంశాల వారీగా వాటిని అమలు చేసిన, అమలు చేయనున్న విధానాల గురించి తెలియజేశారు.ఇదే క్రమంలో గత ప్రభుత్వ వైఫల్యాలు, దాని కారణంగా ప్రస్తుత ప్రభుత్వానికి కలుగుతున్న ఇబ్బందులు ఇతరాలు చెప్పారు. వాటిని అధిగమించి. సంక్షేమం లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల గురించి వివరించారు. .

## దాతలందరికీ కృతజ్ఞతలు

### మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :**వరదబాధితులకు సాయం అందించాలన్న మంత్రి పార్థసారధి పిలుపుతో నూజివీడు నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తల నుండి గత 2వారాల నుండి నుండి సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి నూజివీడు పట్టణ బ్రాహ్మణ సంఘము వారు కె,కృష్ణకుమారి ఆధ్వర్యంలో 1,50 లక్షల, రూ.. చెక్కును మంత్రికి అందజేశారు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి కి చెందిన కార్యకర్తలు విజయవాడ లోని వరద బాధితులకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునకు అనేక సహాయ సహకారాలు మంత్రితో కలిసి అందిస్తున్న కూటమి సభ్యులను పేరు పేరున కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు మంత్రి అందించిన స్ఫూర్తితోఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు అన్నారు. ఆపద సమయంలో తోటివారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మానవసేవే మాధవ సేవ అని మంత్రి అన్నారు. గ్రామ తెలుగుదేశం జనసేన బి,జే,పి. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
శనివారం,
21 సెప్టెంబర్ 2024


## ఆచంట ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రూ.3.50 లక్షలు విరాళం



**భీమవరం, మేజర్ న్యూస్:** ఆచంట నియోజకవర్గం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అపుస్మా పాఠశాలు) విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ సేకరించిన విరాళం 3లక్షల 50వేలు ను ముఖ్యమంత్రి సహాయ నిధికి జమ చేసేందుకు శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలిసి డిమాండ్ డ్రాఫ్ట్ ను అందజేశారు. ఈ సందర్భంలో ఆచంట ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. డిమాండ్ డ్రాఫ్ట్ ను అందజేసిన సమయంలో ఆచంట నియోజకవర్గ ప్రెసిడెంట్ జి. రవికుమార్, సెక్రటరీ కె. రవికుమార్, ట్రెజర్ ఏం. రమేష్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు పి. వెంకట రెడ్డి, ఈసీ మెంబెర్స్ జి. కేశవ, డి. రమేష్, తేతలి సుబ్బారాయుల రెడ్డి, జక్కం విజయ్, గుత్తుల వెంకటేశ్వరరావు, ముప్పిడి ప్రకాష్, కోనాల శ్రీనివాస్ రెడ్డి, కొమ్ముల రామకృష్ణ ఉన్నారు.

## ముదినేపల్లిలో ఉత్సాహంగా 100 రోజుల మంచి ప్రభుత్వం



**ముదినేపల్లి, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజులు పాలనను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల మంచి ప్రభుత్వం ఉత్సవాలను ముదినేపల్లి మండలంలోని వడాలి గ్రామంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేసిన పనులను ఇంటింటికి వెళ్లి కరపత్రాలను ఇచ్చి వాల్ స్టిక్కర్లను అంటించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె సంగమయ్య ,కట్టా కోటయ్య ,గురువు సుబ్రమణ్యం , మట్టా మల్లేశ్వరరావు ,భోజనపు గణేష్ , రాజులపాటి మహంకాళి,కట్టా రామయ్య, నక్క పోలయ్య , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంతో పాటు యోగ కూడా చేయాలి





**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** అంగన్వాడి సెంటర్లో పోషకాహారంమాసఉత్సవాలు సందర్భంగా పౌష్టికాహారంతో పాటు ఆరోగ్యంగా ఉండాలంటే యోగాకార్యక్రమాలు కూడా గర్భిణీలు, బాలింతలు చిన్న చిన్న యోగా ఆసనాలు ఇంటిలో కూడా చేయటం వల్ల గర్భిణిల కు,బాలింతలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పడం జరిగింది. పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలతో సూక్ష్మ వ్యాయామాలు మరియు నాడీ శుద్ధి ప్రాణయామాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ మేరీమాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం మరియు మానసిక ఉల్లాసం ఉంటుందని తద్వారా మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉండవచ్చునని, ఆరోగ్యమే మహాభాగ్యం, అని చెప్పారు. జిఎంఎస్ కే లక్ష్మీ సుజనా మాట్లాడుతూ క్రమం తప్పకుండా చేసే వ్యాయామం వలన సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చును మరియు వయసు రీత్యా వచ్చే అనారోగ్య సమస్యలు, ఎముకల గుల్లబారటం, రక్తహీనత ,బీపీ ,షుగర్, మలబద్ధకం ,గుండెపోటు వంటి ,ఎన్నో అనారోగ్య సమస్యలకు యోగ అనేది చెక్ పెడుతుందని మన రోజు తీసుకునే ఆరోగ్యవంతమైన ఆహారం మన యొక్క ఆలోచనలను మరియు మన యొక్క పనులను తప్పకుండా ప్రభావం చూపిస్తుందని కనుక పిల్లలు మరియు తల్లిదండ్రులు మరియు గర్భిణీలు బాలింతలు కూడా నాణ్యతలేని అనారోగ్యం కలిగించే ఆహారం తీసుకోకుండా పౌష్టికాహాన్ని తీసుకోవాలని చెప్పడం జరిగింది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే వుంది. యోగ అనేది కేవలం శరీరానికి సంబంధించినదే కాదు మానసిక సమస్యలు రాకుండా చేస్తుందనీ, మతిమరుపు, భయం, వంటి రుగ్మతలకు దూరంగా ఉంచుతుంది యోగ భ్యాసం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండలం అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



## రైతు గురువు సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే కామినేనికి రూ.20 వేలు అందజేత

**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముదినేపల్లి మండలం వడాలి గ్రామానికి చెందిన రైతు గురువు సుబ్రహ్మణ్యం వారికుమారులు అప్పాజి , రాంబాబు , మల్లేశ్వరరావులు రూ 20 వేలు నగదును టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ రైతులు కష్టాల్లో ఉన్నప్పటికీ వరద బాధితుల సహాయార్థం ఈ విధంగా నగదు అందజేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి రైతు నాయకులు పోసిన పాండురంగారావు, చిలకలపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి నాయకులుగా ఎదగాలి



**కలిదిండి, మేజర్‌న్యూస్:** కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థుల నాయకత్వం ఎన్నిక లు పురస్కరించుకుని ఎస్. పి. ఎల్, ఏ. ఎస్. పి. ఎల్, గ్రూప్ లీడర్స్ మరియు తరగతి వారీగా లీడర్లు ఎన్నుకొనుట గాను నమూనా ఏ.వీ.ఎం.లను ఉపయోగించి ఎన్నికలు నిర్వహించుట జరిగింది. ఈ ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు కలిదిండి మండల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అధికారి ఎల్. రామకృష్ణ , మరియు మండల విద్యాశాఖ అధికారి. నరేష్ కుమార్ చేతుల మీదగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బ్యాడ్జిలను అందజేసి వారిచేత ప్రతిజ్ఞచేయించినారు. ఈ సందర్భం గా కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఎఫ్. ఏ. 1, తరగతి వారీగా ఫస్ట్ అండ్ సెకండ్ ర్యాంకు లు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ర్యాంక్ బ్యాడ్జెస్ అందించి వారి యొక్క ప్రతిభను కొనియాడారు. ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు వారి యొక్క నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని నేటి విద్యార్థులే రేపటి నాయకులుగా ఎదగాలి అని ఎమ్మార్వో, మరియు ఎంఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ సానా. వెంకట రామారావు, మీనా సరస్వతి మరియు స్కూల్ ప్రిన్సిపాల్ కే. జే. పాండురంగారావు మాట్లాడుతూ విద్యార్థులలో చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ఉండాలని వారి కి భవిష్యత్తులో నాయకత్వ లక్షణాలతో ఏ విధంగా ముందుకు రాణించాలో ఆ విషయాలు కూడా నేర్పుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు ముఖ్యఅతిథిగా ఎక్స్. ఎమ్మెల్సీకమ్మిలి. విఠల్ రావు కూటమి నాయకులు కాళ్ల పాలెం బుజ్జ, సుభాషిని,జడ్డు. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## ఆక్వా ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.3 లక్షల విరాళం



**భీమవరం, మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయము నందు భీమవరం ఆక్వాప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షు లు, సభ్యులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి మూడు లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయడం జరిగింది. జిల్లా నుండి విజయవాడ వరద బాధితుల సహాయానికి ఇంత పెద్ద ఎత్తున స్పందన వస్తుందని ఊహించలే దని, జిల్లా ప్రజలు ఆదరణలో, ఆదర్శంలో ముందు వరుసలో నిలిచారని జిల్లా కలెక్టర్ అభినందించారు. విజయవాడ నగరం ఎన్నడూ చూడని విపత్తును ఎదుర్కొందని, విజయవాడ వరద బాధితులకు సహాయం అందించడానికి జిల్లా ప్రజలు స్పందించిన తీరు నా సర్వీసులో మరువలేనిదన్నారు.

## ఎమ్మెల్యే మద్దిపాటిని కలిసిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు



**ద్వారకతిరుమల, మేజర్‌న్యూస్:** నల్లజర్ల క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన మండల మాదిగ ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు,మాదిగయువత. ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రం లో మాదిగ సామాజిక భవన నిర్మాణానికి స్థలము, నిధులు కేటాయించమని కోరడం జరిగిందినిమాదిగయువత తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సానుకూలంగా స్పందించి మీకు అండగా ఉంటానని, త్వరలోనే సామాజిక భవనానికి స్థలము నిధులుకేటాయిస్తాననిహామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మద్దాల పెద్దిరాజు, కె. ప్రభాకర్, ఏపూరి కిషోర్, చిలక సతీష్,బొబ్బిలి బ్రహ్మన్న, యు. రమణ,కంకిపాటిక్రాంతి కుమార్, చిలకావీరాస్వామి, మండలంలోని అన్ని గ్రామాల మాదిగ యువత పాల్గొన్నారు.

## పాలకొల్లు ఎంపీడీవో కార్యాలయం నుండి రూ.59వేల300లు వరద బాధితులకు విరాళం



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** భీమవరం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంఘాని వెంకటేశ్వరరావు రూ. 59వేల 300లు వరద బాధితుల విరాళం నిమిత్తం డి. డిని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,గ్రామపంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మొత్తం ఈ విరాళాన్ని సేకరించి అందజేయడం జరిగింది. డి. డి అందజేసిన సందర్భంలో పాలకొల్లు ఎంపీడీవో సంఘాని వెంకటేశ్వరరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామూహిక ఎలుకల నివారణ

**భీమడోలు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన ఈనెల సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంను చేపట్టనున్నట్టు వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు. దుద్దేపూడి గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వరి పై కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వాటి నివారణకు రసాయన మందుల స్థానంలో సేంద్రియ వ్యవసాయ విధానాల్లో భాగంగా అగ్ని అస్త్రం ద్రావణాన్ని వినియోగించాలని సూచించారు. దీని తయారీ గురించి రైతులకు తెలియజేశారు. ఆ తర్వాత సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం చేపడతానికి ముందు, తర్వాత తీసుకోవలసిన వివిధజాగ్రత్తలగురించితెలియజేశారు. కార్యక్రమం లో అధిక సంఖ్యలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### అడిషనల్ ఎస్పీ మురళీ కృష్ణ




నర్సాపురం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వైఎన్‌కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. శుక్రవారం జరిగినఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ ముఖ్యఅతిథిగావిచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ' మాదక ద్రవ్యాలు మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే పదార్థాలని,వీటినే మనం డ్రగ్స్ అని పిలుస్తామన్నారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకరమైన వ్యసనము. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావం చూపుతుందని,ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6శాతం జనాభాఅనగా 185 మిలియన్ల మంది మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి. మాదక ద్రవ్యాలలో అనేక రకాలైన నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి,మారిజువానా,కొకైన్,ఎల్. ఎస్. డి. మొదలైనవి ఎన్నో అందు బాటులో ఉండి,వీటిని వివిధ ప్రాంతాలలో చలామణీ చేస్తూ, ఇలా అక్రమ రవాణాకు పాల్పడుతూ కోట్లాది రూపాయల్ని సంపాదిస్తూ యువతను, విద్యార్థులను టార్గెట్ చేసి వారి జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు,యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులై, భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని,ఒకసారి దీనికి బానిసలైన తర్వాత జీవితం అంధకారం అవుతుందని మురళీకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, నరసాపురం పట్టణ సీఐ బి యాదగిరి,కళాశాల డీన్ గంధం శ్రీరామకృష్ణ, ఎమ్‌బిఏ. హెడ్. డా. ఆర్ పార్థసారథి, హెచ్ఆర్‌డి సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు చింతా సోమేశ్వరి, యాకోబు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుంకుళ్లమ్మ ఆలయంలో ఆహ్లాదకరంగా పచ్చదనం



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి క్షేత్రానికి ఉపాలయమైన శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయంలోని పచ్చదనం భక్తులకు ఎంతో ఆహ్లాదకరంగా మారింది. ముందుగా శ్రీవారి క్షేత్రానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం తిరుగు ప్రయాణంలో క్షేత్ర పొలిమేర దేవతగా పూజలు అందుకుంటున్న శ్రీ కుంకులమ్మ అమ్మవారిని భక్తులు దర్శించుకుంటారు. అయితేఅమ్మవారి ఆలయం లోకి వచ్చే భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇలా వచ్చిన భక్తులను పచ్చదనం నేనున్నానంటూ పలకరిస్తుంది అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈవో వేంద్ర త్రినాధరావు, ఈ. ఈ భాస్కర్ చొరవతో ఈ గులాబీ మొక్కలను ఆలయం చుట్టూ భక్తులను కనువిందు చేసే విధంగా ఏర్పాటు చేశారు. డిఈ సూర్య నారాయణ, పర్యవేక్షణలో ఈ మొక్కల పెంపకం సాగుతుంది మన రాష్ట్రమే కాకుండా పక్క రాష్ట్రాలు ఇతరదేశాలనుంచి కూడా ద్వారకా తిరుమల చిన్న వెంకన్నను అలాగే కుంకులమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు వేలాది సంఖ్యలో ఇక్కడికి వస్తుంటారు. అలాగే మరి కొద్ది రోజుల్లో దసరా ఉత్సవాలు కూడా ప్రారంభం కావడంతో ఇలాఆలయ ప్రాంగణంలో మొక్కలను పెంచి పచ్చదనం అలాగే ఆహ్లాదకరంగా చేయడం భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇలా చేయడంపై భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు తమ గ్రామాలకు తిరుగు పయనం అవుతున్నారు.

## చెరకు టన్నుకు రూ.4వేలు మద్దతు ధర ప్రకటించాలి



ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్: చెరకు టన్నుకు 9.5 రికవరీ శాతంపై రూ. 4వేలు మద్దతు ధర ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రాపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ద్వారకాతిరుమల మండలంలోని తక్కెళ్ళపాడు, గుణ్ణంపల్లి గ్రామాలలో పర్యటించి రైతులు సాగు చేస్తున్న చెరకు పంటను పరిశీలించారు. తక్కెళ్ళపాడు లో చెరకు రైతు ముల్లంగి ఈశ్వరరెడ్డి సాగు చేస్తున్న 2468 విత్తనం చెరకు దిగుబడి ఎకరాకు 70టన్నులు రావడంతో సాగు వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల ఎకరాలలో సాగయ్యే చెరకు పంట కాస్త 5వేల ఎకరాలు సాగు పడిపోయిందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా చెరకు రైతులు సంక్షోభంలో కూరుకుపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చెరకు ఫ్యాక్టరీలన్నీ మూతపడ్డాయని చెప్పారు. మూతపడిన చెరకు ఫ్యాక్టరీలను తెరిపించాలని కోరారు. తక్కెళ్ళపాడులో ముల్లంగి ఈశ్వరరెడ్డి చెరకు రైతు సాగు చేస్తున్న విత్తనం ఎకరా కు 70 టన్నుల దిగుబడి వస్తోందని, ఈ విత్తనాన్ని ఆంధ్రా షుగర్స్ పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసి అందించారని, దీన్ని రైతు పట్టుదలగా సాగు చేసి ఎకరాకు 70టన్నులు దిగుబడి సాధించడం అభినందనీయ మన్నారు. చెరకు రైతులను ఆదుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు,జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో ఉచిత ఇసుక పొందడం ఇక సులభతరం

### జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలు సులభంగా ఉచిత ఇసుకను పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

ఇసుకను ఉచితంగా ఇవ్వడమే కాకుండా ఆ ఇసుకను కేవలం రవాణా, నిర్వహణ చార్జీలను మాత్రమే చెల్లించి ఇంటి వద్దకే దిగుమతి చేసే సదుపాయంను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఉచితంగా ఇసుకను పొందటానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ పోర్టల్ నందు https://www.sand. ap.gov.in నమోదు చేసుకుని రవాణా చార్జీలు చెల్లించి ఇసుకను పొందవచ్చున న్నారు. వినియోగదారుడు సంబంధిత నిర్మాణ అనుమతులు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ ద్వారా ఇసుక లబ్యతను బట్టి 24 గంటలు బుకింగ్ చేసుకునే సదుపాయం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇసుకను ఆన్లైన్‌లో బుక్ చేసుకొన్న అనంతరంగనులు, భూగర్భ శాఖ వద్ద నమోదైన వాహనంలో మాత్రమే ఉచిత ఇసుకరవాణాకు అనుమతించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుని స్వంత వాహనం లేదా వారి ద్వారా ఏర్పాటు చేసుకున్న వాహనం లేదా గనుల శాఖ ఏర్పాటుచేసిన వాహనం వీటిలో ఏదైనా గనుల శాఖ వద్ద వాహనం నమోదు తప్పనిసరి అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగాన్ని చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## ఉడతను పెంచుకుంటున్న మహిళ



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** గ్రామంలోని సొంత మార్కెట్ వద్ద నివసిస్తున్న మనుబోలు అరుణ్ కుమారి ఇంటి ఆవరణలో ఉన్న చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు కిందపడిన ఉడత పిల్లను రక్షించి దాని ఆలనా పాలన చూసుకుంటుంది. సాధారణంగా జిల్లాలో కోళ్లను కుక్కలను పిల్లిని పెంచుకోవడం మనం చూస్తూ ఉంటాము. పాలు పట్టించడం బిస్కెట్ వినిపించడంతో చిన్నపిల్లల అందరిని ఆటగట్టిస్తుంది అది చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.

## విద్యతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలి



**భీమడోలు, మేజర్ న్యూస్:** విద్యార్థులు విద్య తో పాటు, ఆటలకు సైతం సమ ప్రాధాన్యత ఇవ్వాలని, భీమడోలు మండల విద్యాధికారి భాస్కర్ కుమార్ కోరారు. భీమడోలు హై స్కూలు వేదికగా శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. 17 అథ్లెటిక్ అంశాలతో పాటు, నాలుగు గేమ్స్, యోగ మరియు చెస్ విభాగాల్లో పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన మండల విద్యాధికారి మాట్లాడుతూ, క్రీడలు ప్రస్తుత పరిస్థితుల్లో విద్య నేర్చుకుంటున్న విద్యార్థులపై ఉంటున్న ఒత్తిడిని తగ్గించేందుకు సహకరిస్తాయన్నారు. ఇదేవిధంగా అథ్లెటిక్స్‌తో పాటు గేమ్స్ విభాగంలో వ్యక్తిగత ప్రతిభ ను కనపరిచిన వారికి మండల స్థాయి జట్టు సభ్యులుగా,ఆ తర్వాత నియోజకవర్గ స్థాయి జట్టు సభ్యునిగా ఆపై జిల్లాస్థాయి జట్టు సభ్యునిగా పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు. ప్రస్తుతంనిర్వహిస్తున్న పోటీల లో 200మంది వరకు విద్యార్థి క్రీడాకారులు పాల్గొంటున్నారని, వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం సమకూర్చిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కోఆర్డినేటర్ వి. వెంకటేశ్వరరావుతో పాటు పలు పాఠశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో స్వచ్ఛత హీ సేవ - కార్యక్రమం



**ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన అగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో శుక్రవారం స్వచ్ఛత హీ సేవ-కార్యక్రమం ను వైద్యాధికారి జాస్తి జగన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కోసం కృషి చేయండి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శుభ్రంగాఉంచండి అంటూ ఆవరణ శుభ్రం చేయించా రు. ఈ సందర్భంగా డాజగన్ మోహన్ మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, మరియు ప్లాస్టిక్ తగ్గింపుపై అవగాహన కల్పించడమే లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం యంపిహెచ్ఇఓ రత్న బాబు, సూపర్ వైజర్లు,ఎయన్‌యమ్‌లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరిస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తుఫానులో వరదలతో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులను ఆదుకునేందుకు పవన్ కళ్యాణ్ వారి స్ఫూర్తితో తాడేపల్లిగూడెం బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపుమేరకు గురువారం నాడు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తాడేపలి గూడెం సభ్యులు సీఎం సహాయనిధికి 3,15,000 రూపాయల చెక్కును ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు అందజేశారు. కొండ్రుప్రోలు జనసైనికులు 50,000 రూపాయలు, నందమూరు సర్పంచ్ శనగన రాంబాబు 15000 రూపాయలను అందజేశారు. శాసనసభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాను వరదలతో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

మానవ దృక్పథంతో ప్రతి ఒక్కరు మన పట్టణం నుంచి వరద బాధితులకు సహాయార్థం విరాలను అందరం సేకరించేలా ముందుకు రావాలని కోరారు.